[Total No. of Pages : 11

# BCCAA/BCGAA - SN301

B.Com. (Genl.)B.Com.(CAS) DEGREE EXAMINATION,
JULY - 2022
(THIRD SEMESTER) (New Regulation)
COMMERCE (CBCS Pattern)
Advanced Accounting (Common paper)
(w.e.f. 2020-2021 Admitted Batch)

**Time : 3 Hours** **Max. Marks : 75**

## SECTION - A (5 × 5 = 25)

Answer any **Five** of the following questions:

1. Write the meaning of Non-profit organization.

వ్యాపారేతర సంస్థ యొక్క అర్థం వ్రాయుము.

2. What are the salient features of Single Entry System?

ఒంటి పద్దు విధానం యొక్క మౌళిక లక్షణములు ఏవి?

3. What is an Installment system?

వాయిదా పద్ధతి విధానం అనగానేమి?

4. What is gaining ratio? Why it is required?

లాభ నిష్పత్తి అనగానేమి? ఇది ఎందుకు ఆవశ్యకము?

5. State the objectives of Realization Account.

పరిష్కార ఖాతా యొక్క ఉద్దేశ్యాలను తెల్పుము.

6. Distinguish between Sale and Hire Purchase.

అద్దె కొనుగోలు పద్ధతి మరియు అమ్మకంల మధ్య తేడాలు.

7. Raj and Vishnu are partners sharing profits and losses in the ratio of 5:4. They admit Ashwat into the Partnership. Raj agrees to surrender 1/3 of his share and Vishnu agreed to surrender 1/4 of his share calculate the sacrificing ratio.

రాజ్ మరియు విష్ణ భాగస్థులుగా లాభనష్టాలను 5:4 నిష్పత్తిలో పంచుకుంటారు. వారు అశ్విత్‌ను భాగస్థునిగా భాగస్వామ్యంలోనికి తీసుకున్నారు. రాజ్ తన వాటాలో 1/3 వంతు వాటాను మరియు విష్ణ తన వాటాలో 1/4 వంతును అశ్విత్‌కు ఇచ్చినారు. అయిన త్యాగ నిష్పత్తిని కనుగొనండి.

8. SUN, MOON and STAR were partners sharing profits and losses in the ratio of 4:3:2. Moon retires from Partnership, the new profit sharing ratio of Sun and Star is 5:3. Find out gain ratio.

'సన్', 'మూన్' మరియు 'స్టార్'లు భాగస్వామ్యంలో భాగస్థులుగా లాభనష్టాలను 4:3:2. మూన్ భాగస్వామ్యం నుంచి విరమణ చేసినాడు. 'సన్' మరియు 'స్టార్' యొక్క నూతన లాభ నిష్పత్తి 5:3. లాభ నిష్పత్తిని కనుగొనండి.



Scanned with OKEN Scanner

## SECTION - B (5 × 10= 50)

Answer **Five** questions

9. a) Explain the differences between Receipts and Payments Account and Income and Expenditure Account.

ఆదాయ వ్యయ ఖాతాలు మరియు వసూళ్ళుచెల్లింపుల ఖాతాల మధ్యగల తేడాలను వ్రాయండి.

OR

b) A summary of Receipts and Payments of Medical Society for the year ended 31-12-2021 is given below :

| Receipts | ₹ | Payments | ₹ |
|---|---|---|---|
| To Balance b/d | 7,000 | By Payment for medicines | 30,000 |
| To Subscriptions | 50,000 | By Honorarium to doctors | 10,000 |
| To Donations | 14,500 | By Salaries | 27,500 |
| To Interest on Investments @7% p.a. | 7,000 | By Sundry Expenses | 500 |
| | | By Equipment purchases | 15,000 |
| To Charity show proceeds | 10,000 | By Charity show expenses | 1,000 |
| | | By Balance c/d | 4,500 |
| | 88,500 | | 88,500 |



Scanned with OKEN Scanner

Additional information :

| | 1-1-2021<br>₹ | 31-12-2021<br>₹ |
|---|---|---|
| Subscriptions due | 5,000 | 1,000 |
| Subscriptions received in advance | 1,000 | 500 |
| Stock of medicines | 10,000 | 15,000 |
| Amount due to medicine suppliers | 8,000 | 12,000 |
| Value of equipment | 21,000 | 30,000 |
| Value of buildings | 40,000 | 38,000 |

You are required to prepare Income and Expenditure Account for the year ended 31st Dec 2021 and the Balance Sheet as on that date.

31-12-2021 నాటి మెడికల్ సొసైటీ వారి వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా వివరాలు దిగువ నీయబడినవి.

| వసూళ్లు | రూ. | చెల్లింపులు | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 7,000 | By మెడిసిన్స్‌కు చెల్లింపులు | 30,000 |
| To చందాలు | 50,000 | By వైద్యులకు గౌరవవేతనం | 10,000 |
| To డొనేషన్లు | 14,500 | By జీతాలు | 27,500 |
| To పెట్టుబడులపై వడ్డీ సాలుకు @ 7% చొప్పున | 7,000 | By వివిధ ఖర్చులు | 500 |
| | | By పరికరాల కొనుగోళ్లు | 15,000 |
| To చారిటీ షో నుంచి వసూళ్లు | 10,000 | By చారిటీ షో ఖర్చులు | 1,000 |
| | | By తేల్చిన నిల్వ | 4,500 |
| | 88,500 | | 88,500 |

అదనపు సమాచారం :

| | 1-1-2021 రూ. | 31-12-2021 రూ. |
|---|---|---|
| రావలసిన చందాలు | 5,000 | 1,000 |
| ముందుగా వచ్చిన చందాలు | 1,000 | 500 |
| మెడిసిన్స్ (సరుకు) నిల్వ | 10,000 | 15,000 |
| మెడిసిన్ సప్లయర్లుకు చెల్లించాల్సిన మొత్తం | 8,000 | 12,000 |
| పరికరాలు విలువ | 21,000 | 30,000 |
| భవనాలు విలువ | 40,000 | 38,000 |

31 డిసెంబరు 2021 తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ వ్యయ ఖాతాను మరియు ఆ తేదీనాటికి ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి.

10. a) Distinguish between Double Entry and Single Entry System? Explain the disadvantages of single entry system.

జంట పద్ధు మరియు ఒంటి పద్ధు విధానాల మధ్య తేడాలను తెల్పి, ఒంటి పద్ధు విధానం యొక్క లోపాలను వివరించండి.

OR



Scanned with OKEN Scanner

b) Mr. Nivas has not kept his books under double entry system. The following balances are available from his incomplete records.

| | 31-12-2020 | 31-12-2021 |
|---|---|---|
| | ₹ | ₹ |
| Cash | 4,300 | 2,400 |
| Bank | 5,300 | 2,200 |
| Stock | 10,400 | 15,450 |
| Creditors | 9,200 | 7,200 |
| Debtors | 8,200 | 10,300 |
| Buildings | 15,000 | 15,000 |
| Furniture | 3,000 | 4,000 |
| Bills Receivable | 6,200 | 8,400 |
| Bills Payable | 7,500 | 5,000 |

During the year his drawings amounted to ₹3,000 of the Debtors ₹300 is bad and a provision of 5% on debtors to be made for doubtful debts and for discount on debtors. Reserve for discount on creditors is to be created at 2%. Depreciation is to be calculated on buildings at 5% and on furniture at 10%. Interest at 6% per annum is to be calculated on the capital at the beginning.



Scanned with OKEN Scanner

You are required to prepare a statement of Profit and Loss for the year ended December 2021 and statement of affairs as on that date.

Mr. నివాస్ అతని పుస్తకాలను ఒంటి పద్దు విధానంలో రూపొందించాడు. అతని అసంపూర్ణమైన రికార్డుల నుంచి దిగువ సమాచారం లభ్యమైనది.

| | 31-12-2020 | 31-12-2021 |
|---|---|---|
| | రూ. | రూ. |
| నగదు | 4,300 | 2,400 |
| బాంకు | 5,300 | 2,200 |
| సరుకు | 10,400 | 15,450 |
| ఋణదాతలు | 9,200 | 7,200 |
| ఋణగ్రస్తులు | 8,200 | 10,300 |
| భవనాలు | 15,000 | 15,000 |
| ఫర్నిచరు | 3,000 | 4,000 |
| వసూలు బిల్లులు | 6,200 | 8,400 |
| చెల్లింపు బిల్లులు | 7,500 | 5,000 |



Scanned with OKEN Scanner

ప్రస్తుత సంవత్సరానికి గాను సొంతవాడకాలు రూ. 3,000. ఋణగ్రస్తులలో రూ. 300లు రాని బాకీలను మరియు 5% రాని బాకీల రిజర్వు మరియు ఋణగ్రస్తులపై డిస్కౌంటును ఏర్పాటు చేయండి. ఋణదాతలపై 2% డిస్కౌంటును ఏర్పాటుచేయండి భవనాలపై 5% మరియు ఫర్నిచరుపై 10% తరుగుదలను ఏర్పాటు చేయండి. ప్రారంభపు మూలధనంపై సాలుకు 6% చొప్పున వడ్డీని లెక్కించండి. 31 డిసెంబరు 2021 నాటికి లాభనష్టాల నివేదికను మరియు వ్యవహారాల నివేదికను తయారు చేయండి.

11\. a) What do you understanding by Hire Purchase system? Explain clearly the method of recording hire purchase transactions in the books of Hire purchaser.

అద్దె కొనుగోలు పద్ధతిని నీవు ఏవిధంగా అర్థంచేసుకున్నావు? అద్దె కొనుగోలు దారు పుస్తకాలలో అద్దె కొనుగోలు వ్యవహారాలను ఏ పద్ధతిలో నమోదుచేస్తారో సవివరంగా వివరించండి

OR

b) A company purchased two machines of ₹21,000 each on Hire purchase system paying ₹12,000 down and remaining in three equal instalments of ₹10,000 each together with interest at 5% p.a. The company writes off depreciation at 10% p.a according to Diminishing Balance method.

The company could not pay the second instalment. The vendor left one machine with the company adjusting the value of the other against



Scanned with OKEN Scanner

amount due taking the machine at 20% depreciation at diminishing balance method. Prepare ledger accounts in the company's books.
ఒక కంపెనీ వారు రెండు యంత్రాలను ఒక్కొంటికి రూ. 21,000 చొప్పున అద్దె కొనుగోలు పద్ధతిపై కొనుగోలు చేసి తక్షణ చెల్లింపుగా రూ. 12,000లను మిగిలిన మొత్తాన్ని రూ. 10,000 చొప్పున మూడు సమానమైన వాయిదాలను సాలుకు 5% వడ్డీతో కలిపి చెల్లించడమైనది. కంపెనీ తరుగులను 10% గా తగ్గుతున్న నిల్వల పద్ధతి ప్రకారం రద్దు పరుస్తారు. కంపెనీ వారు రెండవ వాయిదాను కట్టక పోవటం వలన అమ్మకందారు ఒక యంత్రాన్ని కంపెనీ వారికి మొత్తం విలువకు సర్దుబాటు చేసి రెండవ యంత్రాన్ని 20% తరుగుదలను తగ్గుతున్న నిల్వల పద్ధతిపై లెక్కించి తీసుకొనడమైనది. కంపెనీ వారి పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను తయారుచేయండి.

12. a) What do you mean by Partnership deed? State the contents of the Partnership deed.
భాగస్వామ్య ఒప్పందం అనగానేమి? భాగస్వామ్య ఒప్పందంలోని వివిధ అంశములను తెలుపండి

OR

b) 'A' and 'B' starts business with capital of ₹80,000 and ₹40,000 on 1st January 2021. 'B' is entitled to a salary of ₹500 per month. Interest is allowed on capitals and is charged on drawings at 6% p.a. Profits are to be distributed equally after making above adjustment. During the year 'A' withdrawn ₹8,000 and 'B' ₹10,000. Profits before adjustments amounted to ₹50,000. Assuming capitals to be fixed prepare the profit and loss appropriation and other accounts relating to partners.



Scanned with OKEN Scanner

'A' మరియు 'B' లు 1 జనవరి 2021 నాడు వరుసగా రూ. 80,000 మరియు రూ. 40,000 మూలధనంతో వ్యాపారాన్ని ప్రారంభించారు. 'B' కు నెలకు రూ.500 జీతాన్ని చెల్లించాలి. మూలధనంపై వడ్డీని లెక్కించి మరియు సొంతవాడకాలపై 6% వడ్డీని లెక్కించండి. పై సర్దుబాట్లు చేసిన తరువాత లాభాలను సమానంగా పంచుకోవాలెను. 'A' రూ. 8,000 మరియు 'B' రూ. 10,000 లను సొంతానికి వ్యాపారంనుంచి తీసుకొనడమైనది. మూలధన ఖాతాలు స్థిరమైనవిగా భావించి, లాభనష్టాల వినియోగిత ఖాతాను మరియు భాగస్తులకు సంబంధించిన ఇతర ఖాతాలను చూపండి.

13. a) What is the rule in Garner Vs Murry case.
గార్నర్ Vs ముర్రే కేసుకు సంబంధించిన నిబంధనలు ఏవి?

OR

b) 'A', 'B' and 'C' are partners sharing profits and losses in 2:3:1 ratio. On 31st Dec 2020 they decided to dissolve the firm. On that date the Balance Sheet was :

| Liabilities | Amount ₹ | Assets | Amount ₹ |
|---|---|---|---|
| Creditors | 9,000 | Buildings | 4,000 |
| Bank Overdraft | 4,000 | Plant and Machinery | 7,200 |
| Capitals : | | Stock | 4,800 |
| A 2,400 | | Debtors | 1,200 |
| B 3,000 | | B's Current Account | 2,200 |
| C 2,000 | 7,400 | C's Current Account | 2,600 |
| A's Current Account | 1,600 | | |
| | 22,000 | | 22,000 |



Scanned with OKEN Scanner

Buildings realised ₹2,800, Plant and Machinery ₹5,400, Stock ₹4,000 and Debtors ₹1,200. The dissolution expenses are ₹240. Prepare Realisation Account, Capital and Current Accounts of partners and show final settlement.

'A', 'B' మరియు 'C' లు భాగస్థులుగా లాభనష్టాలను 2:3:1 నిష్పత్తిలో పంచుకుంటారు. 31 డిసెంబరు 2020 నాడు వారు సంస్థను పరిసమాప్తికి గాను నిర్ణయించినారు. ఆ తేది నాటి ఆస్తి అప్పుల పట్టీ.

| అప్పులు | | మొత్తం రూ. | ఆస్తులు | మొత్తం రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | | 9,000 | భవనాలు | 4,000 |
| బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ | | 4,000 | ప్లాంటు మరియు యంత్రాలు | 7,200 |
| మూలధనం: | | | సరుకు | 4,800 |
| A | 2,400 | | ఋణగ్రస్తులు | 1,200 |
| B | 3,000 | | B- కరెంటు ఖాతా | 2,200 |
| C | 2,000 | 7,400 | C- కరెంటు ఖాతా | 2,600 |
| A- కరెంటు ఖాతా | | 1,600 | | |
| | | 22,000 | | 22,000 |

భవనాలు పరిష్కార విలువ రూ. 2,800, ప్లాంటు మరియు యంత్రాలు రూ. 5,400, సరుకు రూ. 4,000 మరియు ఋణగ్రస్తులు రూ. 1,200. పరిసమాప్తి ఖర్చులు రూ. 240. సంస్థ పుస్తకాలలో పరిష్కార ఖాతా, మూల ధనం ఖాతాలు మరియు భాగస్థుల కరెంటు ఖాతాలను చూపిస్తూ తుది పరిష్కారంను చూపించండి.

***